# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
12 నవంబర్ 2025




## ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.కిషన్‌కు ఘన సన్మానం

**కరీంనగర్, నవంబర్ 11(నినాదం)**
వాకర్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డిస్టిక్ 304 అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి కిషన్ కు ఘన సన్మానం ఇటీవల ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ పి కిషన్ ని మంగళవారం రోజున వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 304 గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్చంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పి కిషన్ మాట్లాడుతూ, వాకర్ ఇంటర్నేషనల్ నడవండి నడిపించండి అనే నినాదంతో సమాజంలో తమ వంతుగా కొంత సేవ చేయడం చాలా మంచి విషయమని కొనియాడుతూ, తమ వంతుగా ఐఎంఏ ఆధ్వర్యంలో వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కన్నా వ్యాధులు రాకముందు సోషల్ ప్రివెంట్ మెడిసిన్ గురించి ప్రజలందరికి అవగాహన కల్పిస్తామని అలాగే సీనియర్ సిటిజన్స్ మహిళలు వెల్నెస్ సెంటర్ ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరూ రోజుకి కనీసం 40 నిమిషములు వాకింగ్ వ్యాయామం యోగ చేయాలని, క్రీడలు కూడా ఆడాలని వాకర్ ఇంటర్నేషనల్ కరీంనగర్ తో కలిసి ఐఎంఏ తరపున పాల్గొంటామని తెలిపారు నన్ను సన్మానించిన వాకర్ ఇంటర్నేషనల్ బృందానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ ఎలక్ట్ గుడిపాటి రమణారెడ్డి, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ గొట్టుముక్కల రవీందర్, డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్ బూర జగదీశ్వర్ గౌడ్, వాకర్ ఇంటర్నేషనల్ డిస్టిక్ లీగల్ అడ్వైజర్ రఘునందన్ రాజ్, డిస్టిక్ 303 డిప్యూటీ గవర్నర్లు మిల్కూరి సమ్మిరెడ్డి, గడప కోటేశ్వర్, వాకర్స్ జోనల్ చైర్మన్లు పెంచాల కిషన్ రావు, చాడ రవీందర్ రెడ్డి, రేపోజు కనకాచారి, ముస్కుల విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నసర్లపల్లి గ్రామంలో ప్రజాబాట

**చింతపల్లి, నవంబర్ 11 (నినాదం)**
మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజాబాట కార్యక్రమాన్ని మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నసర్లపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఇ. విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేయడమే తమ శాఖ లక్ష్యమని అన్నారు. అయితే కొన్ని కొన్ని సమయాలలో విద్యుత్తు పంపిణీలో సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అభివృద్ధి కోసం ప్రతి వినియోగదారుడు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మురళీకృష్ణ , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**
**11 నవంబర్ 2025 నాటికి 7890 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు**
**చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తాం**
**రైతులు అనవసర ఆందోళన చెందవద్దు**
**ధాన్యం కొనుగోలు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 11 (నినాదం):**
నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని,జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 సంబంధించి 333 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నవంబర్ 11 నాటికి 1140 మంది రైతుల నుంచి 18 కోట్ల 85 లక్షల రూపాయల విలువ గల 7890 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 7461 మెట్రిక్ టన్నులు రైస్ మిల్లులకు తరలించి, 470 మంది రైతులకు 3073 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి ఏడు కోట్ల 34 లక్షలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని,నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు 14 లక్షల 76 వేల గని బ్యాగులు పంపిణీ చేశామని , గోడౌన్ వద్ద మరో 22 లక్షల 53 వేల గని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని ఎక్కడ ఎటువంటి కొరత లేదని అన్నారు.
ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి కావద్దని ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




## రామానుజన్ గణిత ఒలంపియాడ్‌లో సత్తా చాటిన జయ స్కూల్ విద్యార్థులు

**కోదాడ(నినాదం):**
రామానుజన్ గణిత అకాడమీ రామచంద్రపురం వారి నిర్వహించిన గణిత ఒలంపియాడ్ లో కోదాడ పట్టణానికి చెందిన జయ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల నుండి 19 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మంగళవారం పత్రికా విలేకరులకు తెలిపారు. ఐదవ తరగతి నుండి ముగ్గురు విద్యార్థులు ఆరవ తరగతి నుండి ఇద్దరు ,ఏడవ తరగతి నుండి నలుగురు ,ఎనిమిదవ తరగతి నుండి ముగ్గురు, 9వ తరగతి నుండి 5 గురు, పదవ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులు అర్హత సాధించినట్లుగా తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,వారికి తోడ్పాటును అందించిన ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జిల్లా పద్మ, బింగి జ్యోతి ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.

## బాలికల్లో ధైర్యం నింపేందుకే
# స్నేహిత కార్యక్రమం

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు**

**జమ్మికుంట, నవంబర్ 11 (నినాదం)**
జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి పోసుకో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని,విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని,మంచి స్పర్శ మరియు చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని,ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని తెలిపారు.ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల రక్షణ పట్ల తల్లిదండ్రుల కన్నా ఎక్కువ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మానవీయ కోణంలో వ్యవహరించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి సురేష్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి,సాయి అపూర్వ ఐసిడిఎస్ సూపర్వైజర్, తేజస్వి డిసిపీయు కౌన్సిలర్, కొమురయ్య ఏపిఎం మరియు పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




**బాలికల ప్రాథమిక పాఠశాల లో వైద్య శిబిరం**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది.ఈ వైద్య శిబిరంలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి దగ్గు జలుబు చిన్న చిన్న సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా బాలికలకు డాక్టర్ వరుణ వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్ జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని విద్యార్థులకు సూచించినారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ హేమలత డాక్టర్ మహోన్నత పటేల్ సూపర్వైజర్ అరుణ ఏఎన్ఎం రజిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు.. బండి సంజయ్ చేయూత

**12,292 మంది విద్యార్థులకు**
**పరీక్ష ఫీజు చెల్లింపు**
**బిజెపి సీనియర్ నాయకులు పవన్ రెడ్డి**

**జమ్మికుంట, నవంబర్ 11 (నినాదం)**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ తన జీతం డబ్బులను పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుకు కోసం ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు చెక్కు ద్వారా అందజేసినట్లు, ఇల్లందకుంట మండల బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో చదువుతున్న 12,292మందికి విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు మంత్రి బండి సంజయ్ తమ జీతం డబ్బులను చెక్కు ద్వారా అందజేసినట్లు తెలిపారు, అలాగే అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు సైతం సైకిలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు, రాబోయే సంవత్సరంలో కూడా మోడీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు, చదువుతున్న ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగేగతంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారన్నారు.రాబోయే సంవత్సరంలో కూడా మోడీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి ఆరవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు, చదువుతున్న ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి మట్ట పవన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మికుంట బస్టాండ్.. రైల్వే స్టేషన్‌లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు





**విస్తృత తనిఖీలు నిర్వహించిన నార్కోటెక్ పోలీసులు..**
**సిపి ఆదేశాల మేరకు తనిఖీలు..**
**నార్కోటెక్ సిఐ పుల్లయ్య, పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**

**జమ్మికుంట, నవంబర్ 11 (నినాదం)**
జమ్మికుంట రైల్వే స్టేషన్ బస్సు స్టాండ్ లో నార్కోటెక్ సిఐ పుల్లయ్య జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ లోని ప్రయాణికులతో సహా షాపులలో పోలీస్ జాగిలాలతో విస్తృతంగా స్థానిక పోలీసులు నార్కోటెక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, న్యూఢిల్లీలో జరిగిన బాంబు పేలుడు ఘటనతో అప్రమత్తమైన జిల్లా పోలీస్ యంత్రాంగం కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు బస్టాండ్ రైల్వే స్టేషన్లలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానస్పదంగా కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు ఏదైనా వస్తువులు ఇచ్చిన తీసుకోకూడదని అనుమానాస్పదంగా ప్రజలు తిరిగే ప్రాంతాలలో ఏదైనా వస్తువు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**పోలీసుల తనిఖీలతో ఉలిక్కిపడ్డ ప్రజలు**
మంగళవారం నార్కోటెక్ పోలీసులతోపాటు పోలీస్ జాగిలాలు జమ్మికుంట రైల్వే స్టేషన్ బస్టాండ్ లలో విస్తృత తనిఖీలు చేపట్టగా ప్రజలు ఏం జరిగిందో అని ఉలిక్కిపడ్డారు. ఉన్నపలంగా పోలీసులు పోలీసు జాగిరాలతో అణువు అణువు పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నిస్తూ ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందారు.



## ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులకు రాష్ట్ర జాతీయ స్థాయి గౌరవం

**జమ్మికుంట, నవంబర్ 11 (నినాదం)**
ప్రసంగి డ్యాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్, జమ్మికుంట విద్యార్థుల ప్రతిభకు రాష్ట్ర, జాతీయ స్థాయి గౌరవం లభించింది. గురుస్ స్టూడెంట్స్ & పేరెంట్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియం, కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర జాతీయ స్థాయి నృత్య పోటీలలో, ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్, జమ్మికుంట విద్యార్థులు తమ అద్భుత నృత్య ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకుని విశేష గౌరవం పొందారు. జూనియర్ విభాగంలో స్నికిత అవికాలు సోలో డాన్స్ విభాగంలో అద్భుత ప్రదర్శన చేసి ప్రశంసలు అందుకున్నారు. ప్రకృతి, రసగ్న, సుధీక్ష లు జూనియర్ గ్రూప్ డాన్స్ విభాగంలో తమ కళాత్మక నృత్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రకృతి రసగ్న జంట జూనియర్ డ్యుయెట్ ఫోక్ డాన్స్ విభాగంలో తమ సమన్వయ నృత్యంతో విశేష ప్రశంసలు అందుకున్నారు. సీనియర్ విభాగంలో సునీత గారు సోలో సింగింగ్ విభాగంలో తన గాత్ర ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ప్రతిభావంతులందరికీ షీ టీమ్ సీఐ శ్రీలత ప్రత్యేక ప్రదర్శన సర్టిఫికేట్లు అందజేశారు.అదనంగా, డాన్స్ మాస్టర్లు ప్రసంగి గారు మరియు . రాజేష్ మాస్టర్ గారికి కళారంగంలో విశేష సేవలకు గాను నిర్వహకులచే ప్రత్యేక సన్మానం నిర్వహించబడింది. అలాగే, స్నికిత తల్లిదండ్రులు హరీప్రసాద్ వైష్ణవి విద్యార్థుల కళా ప్రోత్సాహకులుగా ఉన్నందుకు నిర్వహకులచే ప్రత్యేక సన్మానం అందుకున్నారు. నిర్వాహకులు గంగాధర్ మల్లేష్ గంగాధర్ సుమలత ఈ సందర్భంగా విద్యార్థులు, గురువులు, తల్లిదండ్రులను అభినందించి, వారి భవిష్యత్తు కళాజీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యారంగ అభివృద్ధికి కృషిచేసిన నేత అబుల్ కలాం

**భారతరత్న మౌలానా**
**అబుల్ కలాం జీవితం**
**నేటి తరానికి ఆదర్శం**
**డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్**
**కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,**
**మైనారిటీ సెల్ అధ్యక్షులు**
**ఎండి తాజుద్దీన్**

**కరీంనగర్, నవంబర్ 11(నినాదం)**
భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు, భారతరత్న, మాజీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని నేడు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు యం.డి.తాజుద్దీన్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ గారు అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా అబ్దుల్ కలాం ఎన్నో విద్యాసంస్కరణలు చేపట్టడం జరిగిందని యూనివర్సిటీల స్థాపన, విద్యారంగంలో అన్న విప్లవత్మకు మార్పులు తీసుకురావడం జరిగిందని స్వతంత్ర సమరయోధ్యనిగా




మహాత్మా గాంధీ నేతృత్యంలో పనిచేయడంతో పాటు స్వాతంత్రానంతరం భారతదేశం మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్లో విద్యాశాఖ మంత్రిగా పనిచేయడం జరిగిందని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి అటు కాంగ్రెస్ పార్టీకి ఇటు ప్రజలకు ఎన్నో సేవలు చేయడం జరిగిందని పవిత్ర మక్కాలో జన్మించిన అబుల్ కలాం జీవిత చరిత్ర నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని వారు కనుక ఆశయాలను నెరవేర్చడానికి కంకణ బద్ధులమై పనిచేస్తామని అన్నారు.అనంతరం నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో నగరంలోని ఖాన్ పుర గల్ఫ్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ. మోసిన్ హాజరై దాదాపు విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది.. విద్యార్థులకు మౌలానా అబుల్ కలాం జీవిత చరిత్రపై సందేశం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాలలో పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ముస్తాక్ అహమ్మద్ , నేహాల్ అహ్మద్, అబ్దుల్ రహమాన్, ఆరిఫ్, దన్ను సింగ్ మహమ్మద్ చాంద్ , మహమ్మద్ ఇమ్రాన్, హాజీ, సర్వర్ ఖాన్, ఫిరోజ్, సలీముద్దీన్, ఇర్ఫాన్, అబ్దుల్ బారి, బషీరుద్దీన్, సయ్యద్ జమాలుద్దీన్, బొబ్బిలి విక్టర్, షబానా హనీఫ్, లైక్, ఫిరోజ్, ఖలీల్, మహమ్మద్ గౌస్ పాషా, షాకీర్,సలీం, షాకీర్ ఆసిఫ్, అజ్మత్, విక్రమ్ సికిందర్, ఇమ్రాన్, పాషా,సరిల్లరతన్ రాజు,రామిడి రాజిరెడ్డి, స్వప్నశ్రీ,శ్రీరాముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## బాబా ఆలయంలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు

**చింతపల్లి, నవంబర్ 11(నినాదం)**
మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో అలరారుతుందని అన్నారు. ఆలయ నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్మం చికంటి ధనుంజయ,కొమిరిశెట్టి వెంకటయ్య , కుంభం పుల్లారెడ్డి , తడకమళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరు కాని వ్యక్తి అరెస్టు

**పెద్దపల్లి రూరల్,నవంబర్ 11(నినాదం)**
మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన మార్కు సదానందం కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి నందుకు పెద్దపల్లి పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంగిస్తూ, కోర్ట్ ట్రయల్ కు గైహాజరు అవుతున్న రాఘవాపూర్ గ్రామానికి చెందిన మార్కు సదానందం పై పెద్దపల్లి మేజిస్ట్రేట్ నాన్ భేలేబుల్ వారెంట్ జారీ చేయడంతో కోర్టు ఉత్తర్వుల ప్రకారం మార్కు సదానందం ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. నాన్ భేలేబుల్ వారెంట్ జారీ కాబడిన వారిని పట్టుకునేందుకు పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి ఏసీపి జి.కృష్ణ తెలిపారు. కేసులలోని నిందితులు కోర్టు ఆదేశానుసారం సక్రమంగా హాజరు కావాలని పెద్దపల్లి ఏసీపి జి.కృష్ణ అన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

బుధవారం 12 నవంబర్ 2025




## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 11(నినాదం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని జాన్వి కంటి దవఖానాలో మంగళవారం కౌటాల, రవీంద్ర నగర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కౌటాల రవీంద్ర నగర్ లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, గోపాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అనూహ్యస్పందన లభించింది. ఈ శిబిరంలో సీమా సర్కార్ డి ఏ ఓ కంటి పరీక్షలు నిర్వహించారు. 176 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు నారాయణ సర్కార్, ఎంఎల్ మరయ్య, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం

**డాక్టర్ యశోదబాయి**
**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం**

**కల్వకుర్తి, నవంబర్ 11(నినాదం):**

ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని మాహిత ఆసుపత్రి వైద్యురాలు యశోదబాయి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మహిత మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ శివరాం హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ఈ శిబిరం నిర్వహించామన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 400 మందికి ఆధునిక పరికరాలతో రోగులను పరీక్షించి, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా మర్చాల గ్రామస్తులు మాట్లాడుతూ ఉచిత సేవలందించిన మహిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య , మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటీసీ సభ్యులు మల్లేష్ సంతోష్ , మాజీ ఉపసర్పంచ్ మదన్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం,దున్న భాస్కర్ , కల్వకుర్తి మండల బిఆర ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, బిఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాం సర్కార్, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు వజ్ర లింగం, పలస జంగయ్య గౌడ్, తాండ్ర తిరుపతి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## జనరల్ సెక్రటరీగా సారగండ్ల రాజేశ్వరి ఎన్నిక

**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 11 ( నినాదం)**

జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రటరీగా సారగండ్ల రాజేశ్వరి ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాదులో నిర్వహించిన కమిషన్ సమావేశంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ సాయి రమేష్ ఆమె నియామకాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ బాలకృష్ణ ,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామ్మోహన్, హైదరాబాద్ జిల్లా చైర్మన్ శరత్ చంద్ర, సూర్యాపేట జిల్లా చైర్ పర్సన్ రోజా శ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకట్రాపురం యువకుడి ప్రతిభ పరుగు పందెంలో గోల్డ్ మెడల్

**కోదాడ/అనంతగిరి(నినాదం):**




అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన యువకుడు పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. గ్రామానికి చెందిన వద్దేబోయిన సతీశ్ గోవాలో సోమవారం నిర్వహించిన నేషనల్ యూత్ ఛాంపియన్షిప్ పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని 10.24 సెకన్లలో పూర్తి చేసి మొదటి స్థానంలో నిలవడంతో పతకం సాధించారు. ఎనిమిది రాష్ట్రాల నుండి పాల్గొన్న క్రీడాకారులలో గోల్డ్ మెడల్ సాధించడం కఠోరమైన సాధనతో నే సాధ్యమైందనే సతీష్ తెలిపారు.రెండు మూడు నెలలలో ఇంటర్నేషనల్ పోటీలు నేపాల్ లో జరగనున్నాయని. దేశం తరపున ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన సతీష్ కు గ్రామం తరపున ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కొత్తకొండ ఆలయంలో వేలం పాటలు

**భీమదేవరపల్లి నవంబర్ 11 (నినాదం);**

సంక్రాంతి పర్వ దినం సందర్భంగా కొత్తకొండ ఆలయంలో జరుగు బ్రహ్మోత్సవాల కొరకు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు మంగళవారం రోజు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరిగింది. 2026 సంవత్సరం కొరకు నిర్వహించిన ఈ టెండర్ కం బహిరంగ వేలములలో కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు రూ. 12,33,000 లకు కేశెట్టి వంశీకృష్ణ గుమ్మడికాయలు కోర మీసాలు అమ్ముకొను హక్కు రూ. 10,01,000 లకు కేశెట్టి వంశీకృష్ణ పచ్చి కొబ్బరి ముక్కలు సేకరించుకొని హక్కు రూ. 3,50,000 లకు పి. మణిదీప్ తలనీలాలు సేకరించుకొని హక్కు17000 లకు కె.కొమురయ్య , పార్కింగ్ నడుపుకొను హక్కు 61000 లకు జోడు ముంతల రమేష్ బియ్యం బట్టలు చీరలు సేకరించుకొని హక్కు 4,72,000 లకు వి. పరశురామ్ గౌడ్ పుట్నాలు పేలాలు సేకరించుకొను హక్కు 16500 . ఎర్రం శెట్టి ఉపేందర్ వ్యయము లకు సంబంధించిన లోయస్ట్ సీల్డ్ కొటేషన్లు రంగులు సున్నాలు 126000 కొయ్యడ మహేష్ , లైటింగ్ 1,10,000 l. అరవింద్ టెంట్ సామాగ్రి 1,19,000 లకు ఆర్.రాజేందర్ గౌడ్ లకు ఖరారు చేయడం జరిగినది. ఆదాయ టెండర్లలో



2025 లో 25,45,500 రాగా ఈ సంవత్సరం 3150500 ఆదాయం వచ్చినది. గత సంవత్సరం కన్నా ప్రస్తుత సంవత్సరం 6,05, 000.00 ఆదాయం అధికంగా వచ్చినట్లు ఆలయ ఈవో పి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి. అనిల్, పిడిశెట్టి కనకయ్య , మాడిశెట్టి కుమారస్వామి, కంకల సమ్మయ్య, కంకల సదానందం, పూదరి రవీందర్ గౌడ్ ,గాజుల సతీష్, కొక్కరకొండ రాజు, యాటపోలు శ్రీనివాస్ బుర్ర సమ్మయ్య చెంగల కొమరయ్య గూగులోత్ లక్ష్మణ్ నాయక్ కొంగోండ సమ్మయ్య, ఆలయ ఉప ప్రధానార్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు శ్రీకాంత్ , అర్చకులు నందనం సందీప్ , సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా బీసీ జేఏసీ వైస్ చైర్మన్‌గా కొండి సతీష్ నియామకం

**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 11(నినాదం)**

పెద్దపల్లి జిల్లా బీ.సీ జే.ఏ.సీ వైస్ చైర్మన్‌గా పెద్దపల్లి పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, సామాజిక ఉద్యమ కారుడు,సామాజిక విశ్లేషకుడు కొండి సతీష్‌ను నియమించారు.రాష్ట్ర బీ.సీ జే.ఏ.సీ ఆదేశాల మేరకు జిల్లా చైర్మన్ దాసరి ఉషా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బీ.సీ జే.ఏ.సీ వైస్ చైర్మన్ కొండి సతీష్ మాట్లాడుతూ, బీ.సీ లకు రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ బీ.సీ.ల పోరాటం ఆగదన్నారు.జిల్లాలోని వివిధ బీ.సీ సంఘాలు,కుల సంఘాలు, యువజన సంఘాలను కలుపుకొని పోతూ,సమిష్టిగా పోరాడుతామన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టే విధంగా ప్రత్యేక కార్యాచరణతో,ఉద్యమిస్తూ ముందుకు తీసుకు వెళ్తా అని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న బీ.సీ లను సంఘటితం చేస్తూ బీ.సీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు.తనపై నమ్మకంతో,జిల్లా వైస్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన రాష్ట్ర బీ.సీ జే.ఏ.సీ నాయకులు ఆర్. కృష్ణయ్య, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్,బీ.సీ జే.ఏ.సీ జిల్లా చైర్మన్ దాసరి ఉషకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి మృతి బాధాకరం

**టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ. ఖాదర్ పాష**

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 11 (నినాదం) కొత్తకోటలో మైనార్టీ సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి మృతి చెందడం బాధాకరమని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్ పాష అన్నారు. మంగళవారం మైనార్టీ గురుకుల కళాశాలను టీజేఎస్ ఆధ్వర్యంలో సందర్శించారు.వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో మైనార్టీ సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న నవీన్ అనే విద్యార్థి కాలువలో పడి మృతి చెందాడన్నారు.కళాశాల విద్యార్థులు నలుగురు కలిసి సంగిరెడ్డిపల్లి గ్రామం రహదారిలో ఉన్న కెనాల్ కాలువ దగ్గరికి పోవడం జరిగిందని, కాబట్టి వారి పైన కూడా పోలీస్ శాఖ పూర్తిగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్, స్టాఫ్ టీచర్లు, సెక్యూరిటీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగానే ఈ సంఘటన జరిగిందని, వారిపైన కేసు నమోదు చేసి వారిని కూడా శిక్షించాలని తెలంగాణ జన సమితి డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. నవీన్ అనే విద్యార్థి కెనాల్ కాలువలో పడి చనిపోవడం మైనార్టీ గురుకుల కళా కళాశాలకు కాంపౌండ్ గోడ లేనందున సెక్యూరిటీ వైఫల్యంమే కారణమన్నారు.మైనార్టీ గురుకుల విద్యార్థులకు రక్షణ కరువు అయిందని, గురుకుల కళాశాల ముందు పెద్దగా కెనాల్



కాలువ ఉన్నదని అధికారులకు తెలుసని, చుట్టుపక్కల ఒక పెద్ద చెరువు కూడా ఉందని, పక్కనే 44 హైవే ఉన్నది కాబట్టి ఆ కళాశాలకు చుట్టుపక్కల ప్రహరీ కాంపౌండ్ లేనందున విద్యార్థులకు రక్షణ కరువైందని అన్నారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకొని వారి మీద కేసులు నమోదు చేయాలని అన్నారు. అదేవిధంగా మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తక్షణమే నవీన్ మృతి పట్ల సిబిసిఐడి చే విచారణ చేసి వారిపై చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల అధ్యక్షులు ఎండి.సమీ. జిల్లా నాయకులు ఎండి.షఫీ, ఎండి.జహీర్, అబ్బాస్, అలీ, కే.స్వామి తదితరులు పాల్గొన్నారు

## దిల్లీ ఉగ్రదాడి.. పాక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని నవంబర్ 11 (నినాదం న్యూస్) దేశ రాజధాని దిల్లీలో ఇటీవల ఉగ్రవాద మూకలు కారు బాంబు పేల్చి జరిపిన ఉగ్రవాద దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు గోదావరిఖనిలో నిరసన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు జక్కుల నరహరి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కోమల్ల మహేష్, కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడారు. దేశానికి ఉగ్రవాదం పెను ప్రమాదమని, అటువంటి టెర్రరిస్ట్ చర్యలను ఏ మాత్రం సహించేది లేదని వారు స్పష్టం చేశారు.

**దేశమంతటా ఏకం కావాలి:**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తుందని వారు ఉద్ఘాటించారు. ఈ విషాద సమయంలో దేశ ప్రజలంతా సమైక్యతతో, ఐకమత్యంతో ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, జిల్లా నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు జక్కుల నరహరి, నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు అయిత పవన్, మరియు మాదరబోయిన రాకేష్, శివరామకృష్ణ, పవన్, బంగారి సునీల్, నిఖిల్, విశాల్, చెన్నూరు రమేష్, ఇరుగురాల శివ, కాంపెల్లి రఘు, శ్రీనివాస్ యాదవ్, ఆవాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## యూనియన్ బ్యాంక్ 107వ వార్షికోత్సవ వేడుకలు

**నల్లబెల్లి, నవంబర్ 11(నినాదం ):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోయూనియన్ బ్యాంక్ 107వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి శాఖలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ టీ. నగేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు.యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు సకాలంలో బంగారం, పంట రుణాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఖాతాదారులకు సమయానికి సేవలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఇంకా ఖాతాలు లేని వారు వెంటనే బ్యాంకులో ఖాతాలు తెరువాలని సూచించారు. కార్యక్రమంలో డిబిఎం టి. వెంకటేశ్వర్లు, సిఎస్ఏ కె. రామకృష్ణ, కె.ఎస్.



నవీన్‌రెడ్డి, సబ్ స్టాఫ్ పి. రమేష్, గోల్డ్ అప్రైజర్ బి. రాజు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఖాతాదారులకు స్వీట్లు పంపిణీ చేశారు.



## హలో మాల చలో ఢిల్లీ నవంబర్ 26 ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**మల్హార్, నవంబర్ 11 (నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కొయ్యూరు కేంద్రం లో జాతీయ మాలమహానాడు మల్హర్ మండల బాధ్యులు పసుల పోషయ్య, అధ్యర్యం లో నవంబర్ 26 న ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ యొక్క చలో డిల్లి పోస్టర్ఆ విష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన జాతీయ మాల మహానాడు మంథని నియోజక వర్గ ఇన్చార్జ్ కందుల రాజన్న మాట్లాడుతూ నవంబర్ 26 న రాజ్యాంగం అమలైన రోజును పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ గారి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ సభ హక్కుల గురించి సభ యొక్క ఉద్దేశమును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని అదేవిధంగా వర్గీకరణ సవరించాలని జీవో 99 ద్వారా చేసిన రోస్టర్ పాయింట్ సవరించి 20వ రోస్టర్ లో మాలలకు మాలోపు కులాలకు రెండు పాయింట్లు కేటాయించాలని దీనికి అన్ని పార్టీలు సహకరించాలని అదేవిధంగా ఏ రాజకీయ పార్టీ అయినా మాలలకు అన్యాయం చేసిన మాలను చిన్న ఆ పార్టీలకు అందరం కలిసి పార్టీలకతీతంగా బుద్ధి చెప్పడం జరుగుతుందని జాతీయ మాలమహానాడు మంథని నియోజకవర్గ కమిటీ తరపున హెచ్చరించడం జరిగింది ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మాల అంబేద్కర్ అభిమానులు రాజ్యాంగ అభిమానులు రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందే ప్రతి కార్యకర్త పార్టీలకతీతంగా ఈ యొక్క చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో. పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాలపోచమ్మల్లయ్య భూపాల్ పల్లి జిల్లా యువత అధ్యక్షులు సకినాల ప్రశాంత్ మల్హార్ రావు మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ కాటారం మండల నాయకులు బోడ బాపు మల్హార్ మండల నాయకులు గడ్డం ముత్తయ్య వళ్ళెంకుంటా గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుల రవి ,వేల్పుల లచ్చయ్య, వేల్పుల పోచయ్య, జక్కుల రమేష్,కొండ సాగర్ డాక్టర్ భూమయ్య బోడ రామచంద్రం వేల్పుల మల్లయ్య గడ్డ వేల్పుల వెంకట గడ్డం సమ్మయ్య గాడిపెల్లి సమ్మరాజు వేల్పుల వీరయ్య ఎడ్ల సమ్మయ్య నారా రాజేష్ వేల్పుల వెంకట మేకల సుధాకర్ఎ డ్ల సారయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## కొనసాగుతున్న నిత్య అన్నదానం

**36వ రోజు 330 మంది అయ్యప్ప మాలదారులు బిక్ష స్వీకరణ**

**కోదాడ/అనంతగిరి(నినాదం):**

తెలంగాణ శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 36వ రోజు మంగళవారం 330 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా కోదాడ (యూఎస్ఏ) వాస్తవ్యులు గుండపనేని సురేష్ –



రమ్య, (అమరనాయిని శేషగిరి రావు కూతురు) వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో పందిరి వీరయ్య గురుస్వామి,,ఐ వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు, కొమెర వెంకన్న,,గాదం శ్రీను, జడ వీరయ్య, పాలూరి లింగయ్య, గరిడేపల్లి శ్రీను పాల్గొన్నారు.







## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం యువకుడు షేక్ అబ్దుల్ అఖిల్

**మునుగోడు నవంబర్ 11 (నినాదం)**

అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, మత సామరస్యాన్ని చాటాడు ఓ ముస్లిం యువకుడు. మునుగోడు మండలం. దుబ్బ కాలువ గ్రామానికి చెందిన, (దర్గా స్వామి) అలియాస్ షేక్ అబ్దుల్ అఖిల్. అయ్యప్ప మాలదారులకు మునుగోడు మండల కేంద్రంలోని, చండూరు రోడ్డులో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం, అన్నదానం ఏర్పాటు చేశారు. తన చేతులతో అయ్యప్ప స్వాములకు బిక్ష వడ్డించారు. ఆ యువకుడు అక్కడ అందరితోపాటు బిక్ష చేశారు. అనంతరం ఆ యువకుడు మాట్లాడుతూ, ఎంతో కఠోరమైన అయ్యప్ప దీక్ష చేస్తున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, ఆ అయ్యప్ప స్వామి నాతో ఈ పని చేయించాడని, ఇది నిజమని నేను నమ్ముతున్నానని ఆ యువకుడు తెలిపారు. ఆ స్వామి చల్లటి చూపులు ఆయన ఆశీస్సులు నాపై ఉండి నన్ను చల్లగా దీవిస్తే ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తానని తెలిపారు. కులాలు మతాలు వేరైనా మనమంతా భారతీయులమాన్ని అన్నారు. మనమందరం అదే స్ఫూర్తిని చాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, మరియు భక్తులు శ్రీ రామోజు మధు, శివ, గుత్తి రాజు, ఇడికోజు రాము చారి, వీరాపురి జగన్, ఆరేళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
12 నవంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

# ఒకే పట్టణం ఇద్దరు అధ్యక్షులు..

## బహిర్గతమైన బీఆర్ఎస్ వర్గపోరు

**ఇల్లందు నవంబర్11 (నినాదం) :** పట్టణం ఒకటే పార్టీ అధ్యక్షులు ఇద్దరు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఒకరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, నియోజకవర్గ ఇన్చార్జ్ హరిప్రియ మరో వ్యక్తిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇన్ని రోజులు అంతర్గతంగా ఉన్న వర్గ పోరు కాస్త బహిర్గతమైనది వివరాలు ఎలా ఉన్నాయి. బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు దిండిగాల రాజేందర్ వర్గానికి చెందిన ఎండి జబ్బర్ ను బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా,ఇదే తరుణంలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ హరిప్రియ తన వర్గానికి చెందిన సిలివేరి సత్యనారాయణ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నివురు కప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు కాస్త ఇరువురి నియామక పత్రాలతో తేటతెలమైంది. కొన్ని రోజులుగా అంతర్గత కొమ్ములాటతో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న క్రమంలో రెండు నెలల క్రితం టేకులపల్లి లో జరిగిన ఓ సన్నాహక సమావేశంలో రెండు వర్గాలకు చెందిన నాయకులు బాహుబలి





దిగారు. నాటినుండి ఎలాంటి పార్టీ సమావేశాలు, కార్యక్రమాలు ఉన్న రెండు వర్గాల నాయకులు వేరువేరుగా నిర్వహించుకుంటూ వెళ్తున్నారు ఈ క్రమంలో ఏకంగా జిల్లా అధ్యక్షుడు ఒక వ్యక్తిని, నియోజకవర్గ నాయకులు మరో వ్యక్తిని ఇల్లందు పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఇల్లందు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూట కట్టుకొని నాయకులు అంతర్గతంగా తీవ్ర మనోవేదన గురవుతున్న సమయంలో వర్గ విభేదాలు పొడచూపటం కార్యకర్తలకు మింగుడు పడడం లేదు. ఉద్యమ నాటి నుండి నేటి వరకు పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులు వలస వచ్చిన నాయకుల తీరు పట్ల పార్టీ భ్రష్టు పడుతుందని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో ఎలాంటి ఎన్నికలు వచ్చినా ఓటమి పాలు కాక తప్పదని ఇది పార్టీ రాష్ట్ర అధినాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చర్చించుకుంటున్నారు ఏకంగా జిల్లా అధ్యక్షుడిని కాదని నేరుగా స్థానికంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తన వర్గానికి చెందిన వ్యక్తిని పట్టణ అధ్యక్షుడిగా నియమించటమేంటని ప్రశ్నిస్తున్నారు ఇది పార్టీ భవిష్యత్ కి నష్టదాయకమైన నిర్ణయం అని ముందస్తుగా జిల్లా అధ్యక్షుడు స్థానిక నాయకత్వంతో చర్చించి ఉత్తర్వులు జారీ చేసి ఉంటే బాగుండేది అన్నారు. ఇద్దరి ఉత్తర్వుల మూలాన పార్టీ పరువు బజార్లు పెట్టారంటూ ఉద్యమ కాలం నుండి పార్టీలో కొనసాగుతున్న నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏదేమైనా సాధ్యమైనంత తొందరలో రాష్ట్ర అధినాయకత్వం ఇక్కడ జరుగుతున్న వర్గ పోరులో జోక్యం చేసుకొని సర్దుమనిగేలా చేస్తేనే నాయకులు కార్యకర్తలు మిగులుతారని లేదంటే ఇక్కడ పార్టీ నష్టపోక తప్పదు అంటున్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### అన్ని దానాలకంటే గొప్పది అన్నదానం

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ పల్లపోతు వాసు

### వాసవి క్లబ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో అన్నదానం



**కొత్తగూడెం, నవంబర్11(నినాదం):** అన్నం పరబ్రహ్మ స్వరూపం" అంటే అన్నం అనేది భగవంతుని స్వరూపం అని, ప్రతి జీవికి అవసరమైన ఆహారాన్ని భగవంతుడు అందిస్తాడాని, అన్నం అనేది ప్రాణానికి ఆధారం, కాబట్టి దాన్ని గౌరవించాలని, అన్ని దానాలకంటే అన్నదానం ఎంతో గొప్పదని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ పల్లపోతు వాసు అన్నారు. వాసవి క్లబ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మూడవ కార్తీక సోమవారం సందర్భంగా కొత్తగూడెం బస్టాండ్ వద్ద గల చిల్డ్రన్స్ పార్క్ నందు సుమారు 1000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లపోతు వాసు మాట్లాడుతూ.. ఈ అన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి సహకరించిన దాతలు అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వాసవి మాత కృపా కటాక్షాలు ఎల్ల వేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పుర ప్రముఖులు, పెద్ద బజారు వ్యాపారస్తులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ పల్లపోతు వాసుతో పాటు దారా నరసింహ రావు, రేపాక రాజ మనోహర్, రీజియన్ చైర్ పర్సన్ శీమకుర్తి రాజ మనోహర్ , రీజియన్ సెక్రటరీ శీమకుర్తి గాయత్రి, డిస్ట్రిక్ట్ కేబినెట్ జాయింట్ సెక్రటరీ వాస సాయి కళ్యాణ్, ఆర్యవైశ్య అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షులు కంభంపాటి రమేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు దోసపాటి క్రాంతి, చందా శ్రీనివాస్, వారణాశి సురేష్, వందనపు ఓంకార్ నాథ్, ఉప్పల శ్రీనివాస్, కొయ్యడ నగేష్, కొయ్యడ శేఖర్, ముక్కా కనకేశ్వరరావు, ముక్కా కిషోర్ ,ముక్కా మనోహర్, శీమకుర్తి సురేష్, వందనపు వీరభద్రం, మేడిచర్ల సత్యప్రసాద్, మొరిశెట్టి లక్ష్మీ నరసింహారావు, చందా వీరేంద్రనాథ్, గుబ్బా శ్యామ్ గోపాల్, దుపకుంట్ల సాయి,కొండూరు సాయి,భూమా రమేష్, చిట్టూరి నాగరాజు,పసుమర్తి అనంతం,వేముల నిరంజన్,పబ్బిశెట్టి సతీష్,అనుమోలు సాయి,రేపాక హరి,గరినే వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు చేయాలి





- కలెక్టర్ బాదావత్ సంతోష్
- కల్వకుర్తి మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**కల్వకుర్తి, అక్టోబర్ 11 (నినాదం) :** రైతులకు పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. తేమశాతం యంత్రం సహాయంతో పరీక్షించి, పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లో మరింత అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా అన్ని వసతులను అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన పంటను నిల్వ చేయడంలో లేదా తరలించడంలో సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, రవాణా వ్యవస్థ సజావుగా సాగేందుకు ట్రాక్టర్ల, లారీలు అందుబాటును సమీక్షించాలని అధికారులు సూచించారు. పంట తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పని చేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం వేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపనతో రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతను కాపాడుతూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.

రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ అధికారులు తహసీల్దార్ ఇబ్రహీం, తదితరులు ఉన్నారు.

### రైతులకు అందుబాటులో ఉన్న మిల్లులకు

## పత్తి కొనుగోలు పర్మిషన్ ఇవ్వాలి



**కల్వకుర్తి, నవంబర్ 11 (నినాదం) :** రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడకుండా వారికి అనుకూలంగా అందుబాటులో ఉన్న పత్తి మిల్లులకు పర్మిషన్లు ఇవ్వాలని పత్తి మిల్లు యజమానులు, రైతులు కోరారు మంగళవారం కల్వకుర్తి మండల మార్చాల గ్రామ పరిధిలో గల జిన్నింగ్ మిల్లులో జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లాలో అకాల భారీవర్షాల నేపథ్యంలో వందల ఎకరాల్లో పత్తి పంట నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన పంటను అమ్ముకుందామంటే ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలలో ఎకరాకు 7 క్వింటాలకు మించి కొనడం లేదని అదేవిధంగా అకాల భారీ వర్షాల కారణంతో పత్తిలో తేమశాతం పెరగడం, పత్తి రంగు మారడం జరుగుతోందని అన్నారు. అట్టి పత్తిని ఆరబెట్టుకొని తీసుకొని రావాలని సూచిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ కారణం చేత పత్తిని మిల్లుకు తరలించిన రోజు నుంచి రెండు మూడు రోజుల వరకు అక్కడే వేచి చూడాల్సి వస్తోందని దీంతో తేమ శాతం ఎక్కువ పెరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున గ్రామీణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న ప్రతి మిల్లుకు పత్తి కొనుగోలు పర్మిషన్ ఇస్తే రైతులు ఇలాంటి ఇబ్బంది పడకుండా త్వరగా అమ్ముకుంటారని అన్నారు. ప్రభుత్వం ఎల్ వన్, ఎల్ టు.. విధానాన్ని పూర్తిగా తీసివేయాలని కోరుతున్నారు. ఈ విధానంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొన్ని మిల్లులకు మాత్రమే పర్మిషన్ ఇవ్వడంతో రైతులు పత్తిని అమ్ముకోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీంతో రోడ్డు ప్రమాదాలకు కూడా గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో ఎకరాకు 7క్వింటాలకు మించి కొనడం లేదని, ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు అవగాహన లేక దళారులను నమ్మి మోసపోతున్నారని తెలిపారు. కావున రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతులు పండించిన పంటను అందుబాటులో ఉన్న మిల్లులకు తరలించి అమ్ముకునే విధంగా పర్మిషన్ ఇవ్వాలని సంబంధిత అధికారులను రైతులు, నాగర్ కర్నూల్ జిల్లా జిన్నింగ్ మిల్ అసోసియేషన్ ఉపాధ్యాక్షుడు నాగ్గుల వెంకటేశ్వర్లు, జిన్నింగ్ మిలు యాజమాన్యులు వంశీ, రవి, లక్ష్మయ్య, కోరుతున్నారు.

## సూపర్‌స్టార్ అభిమానుల ఓదార్యం

### సినీనటుడు కృష్ణ అభిమానుడికి రూ.10వేలు ఆర్థికసాయం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్11(నినాదం):** సూపర్ స్టార్ కృష్ణ, మహేష్, సితార, బలగం, వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆపదలో ఉన్న సూపర్ స్టార్ అభిమానుల సేవా కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణానికి చెందిన కృష్ణ సీనియర్ అభిమాని ఎండి తవాబుకి రాపాక, కాంతరాజు, జి. సాయి జీ ముద్దాపురం. సురేష్ గౌడ్ అండగా నిలిచారు. సూపర్ స్టార్ కృష్ణ సీనియర్ అభిమాని, టీడీపీ ఇల్లందు నియోజకవర్గం ఇంచార్జి ముద్రగడ, వంశీ ద్వారా 10,116 అందచేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ.. గ్రూపులో ఉన్న ప్రతీ కృష్ణ, మహేష్, అభిమానులు, అందరూ, ఆపదలో ఉన్న అభిమానులకు, తప్పనిసరిగా సహాయం అందిస్తే, ఇంకా ఎక్కువ అమౌంట్ సహాయం చేయవచ్చని, రోజూ వృథా ఖర్చు చేస్తున్నామని, అందులో నీ చిన్న అమోంట్ ను సహాయం చెస్తే, ఆపదలో ఉన్న వారికి చిన్న సహాయమే, వారికి, ఎంతో సంతోషం, మనోధైర్యం ఇస్తుందన్నారు. కృష్ణ ఆత్మ సంతోషిస్తుందని, ఇచ్చిన వారికి, వారి కుటుంబానికి దేవుడు మళ్ళా రెండితలు ఇస్తారని, ఇంకా లాంటి ఎన్నో కార్యక్రమలు చేయాలనీ కోరారు. అనంతరం జి. సాయి మాట్లాడుతూ.. ప్రతీ నెల సహాయం అందిస్తున్న కృష్ణ, మహేష్ అభిమానులకు, ప్రతిఒక్కరికి, గ్రూప్ ను సమర్ధ వంతంగా నిర్వహిస్తున్న సురేష్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కృష్ణ మహేష్ ఫ్యాన్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొడుమూరి సురేష్ బాబు, మహేష్ బాబు వీర అభిమాని, కంపాటి. మహేష్, కంపాటి. ప్రసాద్, అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి






- కలెక్టర్ బాదావత్ సంతోష్

**కల్వకుర్తి, నవంబర్ 11 (నినాదం) :** క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల తెలంగాణ గిరిజన ఆశ్రమ, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 6వ గిరిజన జోనల్ స్థాయి క్రీడలను గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు, అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పోటీలు గెలవడం లేదా బహుమతులు అందుకోవడం కోసం కాకుండా, జీవితంలో క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ప్రేరణగా ఉండాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పాఠశాల స్థాయిలో మాత్రమే పరిమితం చేయకుండా, భవిష్యత్తులో కూడా క్రమంగా కొనసాగించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. క్రీడాభ్యాసం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని, క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమేనని, ఓటమి అనేది విజయానికి నాంది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి స్నేహభావాన్ని అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. నేడు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. క్రీడల్లో ఓటమిని ఒక పాఠంగా తీసుకుని, మరింత సాధన చేసి విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, తహసీల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, పీఈటీలు, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం


## రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 11 (నినాదం) :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బహుజన భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బిల్డర్స్ వేలాది మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తూ ఇతర ప్రాంతాలకు చెందిన కార్మికులను కారు చౌకగా తెచ్చి నిర్మాణ పనులు చేయించుకుంటూ, స్థానిక భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతిస్తున్నారన్నారు. అనంతరం బహుజన భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నూతన నగర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాటల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు జన్నెపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వై. గోపాల్, సహాయ కార్యదర్శులుగా ఎం. అనిల్, సి. రవి, కోశాధికారి టి. విజయ్, కమిటి సభ్యులు అమ్ జాద్, ప్రవీణ్, శ్రీను, షేక్ సుల్తాన్, విజయ్, సాయినాథ్ లు ఎన్నికయ్యారు.నగర అధ్యక్షులు యాటల అనిల్ కుమార్ తెలిపారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



**మధిర, నవంబర్ 11 (నినాదం):** భారత స్వాతంత్ర సమర ముఖ్య నాయకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం నాడు మధిర పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శివకృష్ణ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గచ్చుబావి శుభ్రత కోసం స్వచ్ఛందంగా తరలిన యువత



**కల్వకుర్తి, నవంబర్ 11 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలో శతాబ్దాల చరిత్ర గలిగిన గచ్చుబావి చాలాకాలంగా పాడుబడి, పూర్తిగా మట్టితో కూరుకుపోయి చెత్తాచెదారంతో శిథిలావస్థలో గత వైభవం కోల్పోయి దీనావస్థలో ఉన్న గచ్చిబావికి పూర్వవైభవం తెచ్చే దిశగా పాటుపడాలని స్థానిక యువకులు సంకల్పించారు. అందులో భాగంగా మంగళవారం వివిధ హిందూ సంఘాలు, స్థానిక యువజన సంఘాలతో సమావేశం ఏర్పరచుకొని నేటి నుండి బుధవారం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల మధ్య ప్రతిరోజు ఒక గంట కేటాయించి స్వచ్ఛందంగా గచ్చుబావిని శుభ్రపరచుకోవాలని నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమానికి స్థానిక యువతీ యువకులు పట్టణ పుర ప్రముఖులు అందరు కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని గచ్చు బావి అభివృద్ధి కమిటీ వారు కోరుతున్నారు.

## కొత్తకొండ ఆలయంలో వేలం పాటలు



**భీమదేవరపల్లి నవంబర్ 11 (నినాదం):** సంక్రాంతి పర్వ దినం సందర్భంగా కొత్తకొండ ఆలయంలో జరుగు బ్రహ్మోత్సవాల కొరకు శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం కొత్తకొండ నందు ఆదివారం రోజు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరిగింది. 2026 సంవత్సరం కొరకు నిర్వహించిన ఈ టెండర్ కం బహిరంగ వేలములలో కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు రూ. 12,33,000 లకు కేశెట్టి వంశీకృష్ణ గుమ్మడికాయలు కోర మీసాలు అమ్ముకొను హక్కు రూ. 10,01,000 లకు కేశెట్టి వంశీకృష్ణ పచ్చి కొబ్బరి ముక్కలు సేకరించుకొని హక్కు రూ. 3,50,000 లకు పి. మణిదీప్ తలనీలాలు సేకరించుకొని హక్కు17000 లకు కె.కొమురయ్య , పార్కింగ్ నడుపుకొను హక్కు 61000 లకు జోడు ముంతల రమేష్ బియ్యం బట్టలు చీరలు సేకరించుకొని హక్కు 4,72,000 లకు వి. పరశురామ్ గౌడ్ పుట్నాలు పేలాలు సేకరించుకొను హక్కు 16500 . ఎర్రం శెట్టి ఉపేందర్ వ్యయములకు సంబంధించిన లోయస్ట్ సీల్డ్ కొటేషన్లు రంగులు సున్నాలు 126000 కొయ్యడ మహేష్ , లైటింగ్ 1,10,000 అరవింద్ టెంట్ సామాగ్రి 1,19,000 లకు ఆర్.రాజేందర్ గౌడ్ లకు ఖరారు చేయడం జరిగినది. ఆదాయ టెండర్లలో 2025 లో 25,45,500 రాగా ఈ సంవత్సరం 3150500 ఆదాయం వచ్చినది. గత సంవత్సరం కన్నా ప్రస్తుత సంవత్సరం 6,05, 000.00 ఆదాయం అధికంగా వచ్చినట్లు ఆలయ ఈవో పి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి. అనిల్, పిడిశెట్టి కనకయ్య , మాడిశెట్టి కుమారస్వామి, కంకల సమ్మయ్య, కంకల సదానందం, పూదరి రవీందర్ గౌడ్ ,గాజుల సతీష్, కొక్కరకొండ రాజు, యాటపోలు శ్రీనివాస్ బుర్ర సమ్మయ్య చెంగల కొమరయ్య గూగులోత్ లక్ష్మణ్ నాయక్ కొంగోండ సమ్మయ్య, ఆలయ ఉప ప్రధానార్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు శ్రీకాంత్ , అర్చకులు నందనం సందీప్ , సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర విద్యుత్ శాఖ నూతన డివిజన్ డిఈగా బండి శ్రీనివాసరావు



**మధిర, నవంబర్ 11 (నినాదం):** మధిర నియోజక వర్గాన్ని అనుసంధానిస్తూ (మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ) నూతనంగా ఏర్పడిన విద్యుత్ శాఖ మధిర డివిజన్ డిఈగా బండి శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టనున్నారు. మీరు ప్రస్తుతం వైరా డివిజన్ డిఈగా విధులు నిర్వహిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన మధిర డివిజన్ కు డి ఈ గా బదిలీపై రానున్నారు.

బుధవారం, తెలంగాణ
12 నవంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** ఈనెల 16 ఆదివారం కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలను నిర్వహిస్తున్నామని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం నాయకులు చుండూరు వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం అనంతగిరి మండలంలోని వాయిలసింగారం గ్రామంలో వనభోజనాలకు సంబంధించి కరపత్రాలను గ్రామంలోని కమ్మ సంక్షేమం సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సహోదరులంతా కార్తీక మాస ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మ సంఘం నాయకులు,సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత..

**కోదాడ/రూరల్( నినాదం):** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న లారీని కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్న సంఘటన కోదాడ మండల పరిధిలోని రామపురం క్రాస్ రోడ్ లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఇసుక రీచ్ నుంచి ఇసుకను లోడ్ చేసుకుని హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ ఆపి తనిఖీ చేయగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనంగా తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు లారీని స్వాధీనం చేసుకొని డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై స్పందించిన కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమ రవాణా ఎక్కడైనా గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అబుల్ కలాం ఆజాద్



**కోదాడ(నినాదం):** స్వతంత్ర భారతదేశంలో విద్యారంగ అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ అని కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.హదసారాణి అన్నారు. మాజీ విద్యా శాఖ మంత్రి స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .. ఈ కార్యక్రమంలో కళాశాల వయసు ప్రిన్సిపల్ చంద అప్పారావు, అధ్యాపకులు జి. సైదులు, ఎస్ ఎం రఫీ, సైదమ్మ, కే. సైదులు, టి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు

## అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్..

### డీఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడనవంబర్ 10(నినాదం) :**మిర్యాలగూడ పట్టణానికి అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్న.. సేవిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయి నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన అనంతరం డీఎస్పీ రాజశేఖర్ రాజు వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ వన్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమంగా గంజాయి సేవించడంతో పాటు విక్రయిస్తున్న15మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.వారి వద్ద నుంచి 2.50 కిలోల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే మరో గంజాయి నిందితుడు పరారీలో ఉండగా గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.ముఖ్యంగా పల్నాడు,సీలేరు ప్రాంతాల నుంచి కొందరూ అక్రమంగా మిర్యాలగూడకు గంజాయి సరఫరా చేస్తున్నారని తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఎవరైనా గంజాయి సరఫరా చేసిన.. సేవించిన.. విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో సీఐలు నాగభూషణరావు, సోమనరసయ్య, ఎస్సై సైదిరెడ్డి,సిబ్బంది ఉన్నారు.

## డిల్లీ పేలుళ్ల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు



**కోదాడ(నినాదం):** డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో అప్రమత్తత వాతావరణం నెలకొంది. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో మంగళవారం జిల్లా పోలీస్ భద్రతా విభాగం విస్తృత భద్రతా తనిఖీలు చేపట్టింది.బస్టాండ్, కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్ వంటి జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులు నిఘా కొనసాగించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, బస్సులు, లగేజీ, షాపులు, అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులు సవివరంగా తనిఖీలునిర్వహించారు.అనుమానితులపై నిఘా కట్టుదిట్టంపట్టణంలో కొత్త వ్యక్తుల కదలికలు, మాదకద్రవ్యాల రవాణా, నిషేధిత పదార్థాల చలామణి నిరోధం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. లాడ్జ్ యజమానులు గుర్తింపు రుజువు లేని వ్యక్తులకు వసతి ఇవ్వవద్దని హెచ్చరించారు.డాగ్ స్క్వాడ్ సిబ్బంది మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాలను గుర్తించే ప్రత్యేక శునకాలను వినియోగించి తనిఖీలు చేశారు. జిల్లా పోలీస్ అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### గంజాయి నిర్మూలనకు సమిష్టిగా గళమెత్తిన జగద్గిరిగుట్ట వాసులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 11 (నినాదం) :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయిలేని సమాజం నిర్మిద్దామని జగద్గిరిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో జగదీగుట్ట డివిజన్ కు చెందిన అన్ని బస్తిలకు చెందిన కమిటీల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై గలమెత్తి చాటారు. గంజాయి కి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బస్తి కమిటీల నాయకులు ముక్తకంఠంతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో గంజాయి నిర్మూలన కోసం కలిసి పనిచేద్దామని తీర్మానించారు. జగద్గిరిగుట్టలో గంజాయి అమ్మాలనుకునే వారికి, సేవించాలనుకునే వారికి జగద్గిరిగుట్టలో అటువంటి వారు ఎవరికి ఇండ్లను, వ్యాపార కూడళ్లను అద్దెకు ఇవ్వరాదని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఒకసారి గంజాయి కేసులో పట్టుబడితే జగద్గిరిగుట్ట నుండి బహిష్కరించాలని, అన్ని బస్తీలలో గంజాయి వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి బస్తీ ప్రజలను చైతన్యవంతం చేయాలని నేడు జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అన్ని రాజకీయ పార్టీలు, బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్టలో మానవహారాన్ని వేలాది మందితో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో గంజాయి రహిత సమాజం నిర్మించడం కోసం ప్రజలంతా ఏకం కావాలని గంజాయి వ్యతిరేక కమిటీ నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులను ప్రవీణ్ ఆహ్వానించగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన సీనియర్ నాయకుడు యేసు రత్నం,మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శిలు హరినాథ్, రాములు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు గణేష్, యువజన నాయకులు సాయి పంతుల, పవన్ రెడ్డి, జనసేన సతీష్, బిజెపిహనుమంతు చారి, రాజు యాదవ్, ప్రజానాట్యమండలి బాబు,ఏఐటీయూసీ శ్రీనివాస్, దుర్గయ్య, సదానంద, శ్రీనివాస్ నగర్ ఖయ్యూం,సీనియర్ జర్నలిస్ట్ తొండ వెంకట్, లెనిన్ నగర్ సదానందం, వనం రాజు, జీవి శ్రీనివాస్,రవీందర్ గౌడ్, మైసమ్మ నగర్ బసప్ప, రవి, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి,కృష్ణ గుడ్ మార్నింగ్ మురళి, సూరారం కాలనీ అధ్యక్షుడు సందీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ త్రివేణి, విశ్వబ్రాహ్మణ సంఘం మనోహర్ చారి, దిన బందు కాలనీ ప్రవీణ్, అంజయ్య నగర్ వెంకటేష్, హెల్పింగ్ హాట్స్ హెల్పింగ్ హార్ట్స్ విజయ్, రాజు ఇమామ్ నరసింహ సామిల్ నరసింహారెడ్డి శ్రీనివాస్ సుంకిరెడ్డి అన్ని బస్తీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్
- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**కల్వకుర్తి, నవంబర్ 11 (నినాదం) :**విద్యార్థులకు విద్య తో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల జూనియర్ బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ చంద్రకళ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మైనార్టీ వెల్ఫేర్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృగి ఆనంద్ కుమార్ హాజరై అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలన్నారు. కళాశాల స్థాయి నుంచి జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన దిశగా పయనించాలని సూచించారు. విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి విద్యా ప్రయోజనాలను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకొని వాటిలో నైపుణ్యాలను పెంపొందించుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో సుజనాత్మకతతో పాటు వారిలో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అధ్యాపకులు తరగతి గదిలోని అందరి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందరిని ఒకే సామర్థ్యం కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రిన్సిపాల్ చంద్రకళ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రభుత్వంలో మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా కలాం ఆజాద్ అన్నారు.విద్యార్థులు బాగా చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అర్ ఎల్ సి కిరణ్మయి మాట్లాడుతూ విద్యా ర్థులకు స్ఫూర్తిదాయక సందేశాలను అందించారు.

అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలు అందర్నీ ఆకట్టు కున్నాయి. ఉపన్యాసం, వ్యాసరచన, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు బహుమతులను అందించారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రామకాంత్, మాసూద్,మాజీ కౌన్సిలర్ ఎజాస్,కాంగ్రెస్ నాయకులు జమ్ముల శ్రీకాంత్, రేష్మ బేగం, రెహానా బేగం, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ధాన్యం కొనుగోలుపై విచారణ చేపట్టిన సివిల్ సప్లై డిఎస్పి యాదయ్య



**మిర్యాలగూడ నవంబర్ 11 (నినాదం):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కొనుగోలు చేసినట్లు సివిల్ సప్లై అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. అక్రమంగా ధాన్యం కొనుగోలు పై మంగళవారం సివిల్ సప్లై డిఎస్పి యాదయ్య ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డ్ లో ఆలగడప పిఎసిఎస్ ద్వారా ఐకెపి సెంటర్- 1 నుంచి అక్రమ కొనుగోలు చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చి సివిల్ సప్లై అధికారులు విచారణ చేపట్టారు. మిర్యాలగూడ అవంతిపురం వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ విస్తరణ అధికారి ఆఫ్రీన్, సీఈఓ సైదులు, కంప్యూటర్ ఆపరేటర్ల తోపాటు ధాన్యం విక్రయించిన రైతులను విచారించారు. విచారణలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి రైతుల పొలాల వద్ద ధాన్యం కొనుగోలు చేసినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలిపారు. మరో రెండు రోజుల విచారణ అనంతరం పూర్తిస్థాయి నివేదికను సివిల్ సప్లై కమిషనర్ కు అందజేయనున్నట్లు డీఎస్పీ తెలిపారు. నివేదిక ఆధారంగా అక్రమాలకు పాల్పడిన అధికారుల పైన చర్యలు తీసుకొనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై తహసిల్దార్ కమల్ పాషా, డిప్యూటీ తాసిల్దార్ రావుల సైదులు తదితరులున్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 11 (నినాదం ):** మహాత్మా జ్యోతిరావు పూలేవెనుకబడిన తరగతుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఘనంగా ప్రారంభించారు. మంగళవారం నాగార్జునసాగర్. మహాత్మ జ్యోతిరావు పూలేవెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14.19 పోటీలను నిర్వహించిన ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం ఉల్లాసానిస్తాయన్నారు క్రీడల ద్వారా క్రమశిక్షణ జట్టు భావన నాయకత్వ లక్షణాలు అలవడుతాయనీ. క్రీడల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ చాటుకోవాలనీ చెప్పారు.ఇప్పటినుంచి బాలికల పాఠశాలను నిత్యం విజిట్ చేస్తానన్నారు బాలుర పాఠశాలలో కూడా విజిట్ చేస్తానన్నారు. తెలుగువారికి క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపిస్తారు వి ఎస్ లక్ష్మణ్ క్యాబినెట్ మంత్రి అజారుద్దీన్ ఐపీఎల్ 6 కొట్టిన క్రీడాకారుడు షెమిద్దీన్ లాంటి క్రీడ ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని ఈ దిగజాల కృషి క్రమశిక్షణ పట్టుదల యువతకు ఆదర్శమని క్రీడలతో మానసిక ధైర్యం పెరుగుతాయన్నారుకవాతు చేసిన విద్యార్థులను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్ . ఆర్ సి ఓ స్వప్న మండల విద్యాధికారి తరిరాము డిప్యూటీ ఎమ్మార్వో శ్రీదేవి మున్సిపల్ కమిషనర్.వేణు ప్రిన్సిపల్ రవికుమార్. ఎస్సై ముత్తయ్య పాల్గొన్నారు

## ఎడ్ల రామ్‌కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైన్ ద ట్రైనర్ ఉత్తమ ప్రసంగ ప్రదర్శన అవార్డ్

- నేషనల్ ట్రైనర్, ప్రొడ్యూసర్ కె.వి. ప్రదీప్ చేతుల మీదుగా, అవార్డు



**మల్కాజ్‌గిరి, నవంబర్ 11 (నినాదం):** హైదరాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హొటల్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్ఫూర్తి బ్యాచ్ (255) 40 రోజుల ఆన్ లైన్ శిక్షణ తో పాటు ,రెండు రోజులపాటు శనివారం, ఆదివారం మోటివేషనల్ "ట్రైన్ ది ట్రైనర్" వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎడ్ల రామ్ చురుకుగా పాల్గొని, తన అసాధారణ ప్రదర్శనతో ఉత్తమ ప్రసంగ ప్రదర్శన అవార్డ్ ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ సర్టిఫికెట్‌ను ప్రముఖ టాలీవుడ్ నటుడు, నేషనల్ ట్రైనర్, ప్రొడ్యూసర్ కె.వి. ప్రదీప్ చేతుల మీదుగా, అవార్డు ను ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీమతి కె. మాధవి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గవర్నింగ్ బాడీ సభ్యుడు శ్యామ్ రథోడ్, అలాగే ఈ బ్యాచ్ ఇన్‌చార్జ్ వాడేకార్ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఉచితంగా వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్, లీడర్‌షిప్ వంటి అంశాలపై శిక్షణ అందిస్తూ, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ముందంజలో ఉంది.ఈ సందర్భంగా ఎడ్ల రామ్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణగా అందించి, సమాజ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ అందించనున్నాను అని తెలిపారు. 30 మంది ట్రైనర్లలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రీజియన్ వన్ ప్రెసిడెంట్ జి. రవికుమార్, నేషనల్ గవర్నింగ్ బాడీ సభ్యులు, పాల్గొన్న ట్రైనర్లు అందరూ ఆయనను అభినందించారు.

## గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 11 (నినాదం):** జిల్లాలోని చిన్ననీటి వనరుల లెక్క తేల్చేందుకు నిర్వహించనున్న గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తన ఛాంబర్ లో జిల్లాలో చిన్ననీటి వనరుల గణనపై సంబంధిత శాఖల జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్ననీటి పారుదల వనరుల గణన ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్లలోపు విస్తీర్ణం ఉన్న జలవనరుల గణన మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని వెల్లడించారు. తహసీల్దార్, ఎంపీఎస్‌వో, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్‌వైజర్‌గా ఉంటారని, జీపీవో లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్అసిస్టెంట్లు, ఏఈవోలు ఎన్యూమరేటర్లు గా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలో ఉన్న 228 రెవెన్యూ గ్రామాల్లో చిన్న నీటి వనరుల గణన కోసం 67 మంది ఏఈవోలు,102 మంది జిపిఓ లు, అవసరానికి తగ్గట్టుగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను కేటాయించాలన్నారు.జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా మండలాల స్థాయిలో త్వరతగతిన శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. పీపీటి ద్వారా ఎన్యూరేటర్లకు మొబైల్ అప్లికేషన్ జనన ప్రక్రియపై స్పష్టంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు.నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను గణన చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డిపిఓ తరుణ్ చక్రవర్తి, సిపిఓ రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ రాజశేఖర్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

